## కాలమ్ వాటని కథ

### 'ఆట'

"ఏమిటీ? కొంచెంజరుగు, పదినిమిషాలై నువ్వే చూస్తున్నావు. మిగిలినవాళ్ళు చూడనక్కరలేదా ఏమిటీ?"

"కాస్త నోరుమూసుకుని వుంటావా ఆట మంచి పట్టులో వుంది. ఎలా కొడుతున్నాడంటే, భూమిదద్దరిల్లేటట్టు కొడుతున్నాడు."

"మమ్మల్ని కూడా కాస్త చూడనీ, అంత బాగా ఆడుతోంటే."

"వేలెడంత లేరు మీకేమాత్రం బోధ పడుతుంది, యీ ఆట గురించి."

"పెద్ద మొనగాడివి బయల్దేరావు గాని. మాకూ తెల్సులేవోయ్ ఆట గురించి."

బ్లూ లాగూన్ హెల్త్ క్లబ్ ఎండ్ మసాజ్ సెంటర్ వద్ద యీ హడావిడి అంతా. నలుగురు విద్యార్థులు ఓరగా తీసి వున్న కిటికీ వద్ద చేరి లోపలికి చూస్తున్నారు.

"అద్గదీ. అలా కొట్టాలి."

"అలా పట్టుకుని పొంటుకి రాస్తున్నాదేమిటి?"

"ఇందాకటి నుంచి ఆడుతున్నారు. గద గద కొట్టరేమిటి? ఆటకి కొత్తలా వుంది."

"నోర్ముయ్. కొత్తట. కొత్త. నువ్వు అక్కడికి వెళ్ళి ఆడితే తెలుస్తుంది."

"సరేలేవోయ్. పెద్ద ఆటగాడిలా మాట్లాడుతున్నావ్ చూద్దమేనా లేక అదే అలవాటుందా?"

"అందరూ ఆడేవాళ్ళంటే చూసి ఆనందించే వాళ్ళు ఎక్కడనుంచి వస్తారు. ఆడేవాడికంటే చూసేవాడికి కలిగే థ్రిల్. కిక్ నీకేం తెలుసురా కుంకా!"

సాధారణంగా ఆదివారాల్లో ఈ మసాజ్ సెంటర్లకి మంచి బిజినెస్. రాత్రీ. పగలు కూడా. మిగిలిన రోజుల్లో వాళ్ళ బిజినెస్ అంతా రాత్రి ఏడు తర్వాతే. ఈమధ్య నగరంలో వీధికొకటో. రెండో ఇలాంటి హెల్తు క్లబ్బులు వెలుస్తున్నాయి. అందులోనూ హాస్టల్స్ దగ్గర, ప్రయివేటు కాలేజీల దగ్గర. లాడ్జీల దగ్గరఅయితేయింక చెప్పలేం. సాధారణంగా బిజినెస్ చాలా పకడ్బందీగా జరుగుతుంది. అలాంటిది ఒక కిటికీ ఓరగా తీసి వుందంటే ఆశ్చర్యమే. ఆఫీసుకివెళ్తున్న నాకు అనుమానంవచ్చింది, 'యింత దేరింగా' అని. కుతూహలం పట్టలేక కిటికీ వద్దకు వెళ్ళి చూద్దునుకదా, లోపల కలర్ టి.వి.లో ఇండియాకి-ఇంగ్లండుకు మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ రిలే.

—ఓ.ఆర్.కె. రావ్

ఉత్పత్తి తగ్గింది.

అవసరం మరీ పెరిగింది.

ఈ జనానికుండే వేలంవెర్రి మనస్తత్వాన్ని బాగా వాడుకోగలిగింది మేరీ.

గ్యాసు పొయ్యిలు వెయ్యవస్తే నాల్గు వేల మందికి ఇవ్వటం కుదరదుగదా!

అదీగాక. ఎవరికివ్వాలో. ఎవరికివ్వకూడదో. అర్థంకాక తికమక ఏర్పడే ప్రమాదం వుంది.

'ఈ అవకాశం పైరవీని పెంచి వ్యాపారాన్ని చికాకు చేస్తుంది.' అని ఆలోచించి మేరీ ఒక శుభముహూర్తాన సీరియల్ సిస్టమ్‌ను ప్రకటించింది.

గ్యాస్ పొయ్యికి 500 అడ్వాన్సు మొదట కట్టి. వరసక్రమంలో పేరు నమోదు చేయించుకుంటే. కోటా రాగానే ఆ క్రమం ప్రకారం పంపిణీ చేయడం జరుగుతుంది.

ఈ విషయం గృహిణులకు అర్థమవడం. రెండుపూటల్లో నాల్గువేల ఎనిమిది వందల పేర్లు, అయిదు వందల లెక్కన అడ్వాన్సు కట్టి నమోదు చేయించుకోవడం జరిగిపోయింది.

అయితే ఇక్కడకొచ్చే కోటా వెయ్యి పొయ్యిలే.

మిగిలిన వాళ్ళు మళ్ళీ కోటాలో తీసుకుంటారు.

మరి అడ్వాన్సుగా వచ్చిన పైకం $4800 \times 500 = 2400000$ రూపాయలు. లెఖ్ఖ చెప్పాల్సిన అవసరంలేని డబ్బు అప్పనంగా చేతి కొచ్చిందన్నమాట. పైగా దీనికి వడ్డీవుండదు. ఈ పొయ్యిలన్నీ పూర్తయ్యేసరికి ఎట్టాగూ మూడు సంవత్సరాలు పడ్తుంది. అప్పటిదాకా ఈ పైకం ప్రసక్తి ఎక్కడా రాదు. ఈ ప్రజలడబ్బుతో ఏ వ్యాపారమైనా చేయవచ్చు. ఇది స్వంత పెట్టుబడిక్రింద లెఖ్ఖన్నమాట.

ఈ టర్నోవరూ. ఈ వ్యాపారమూ అహమద్‌కు ఆశ్చర్యాన్ని కలిగించింది. మేరీ బుద్ధికు జోహారులర్పించాడు.

ఆమెను ఆల్కహాలిక్ కింగ్స్‌కి గర్వంగా పరిచయం చేసాడు విందులో.

అతను జనాంతికంగా మాటాడిన మూడు మాటల్లోనూ మేరీ స్తుతి కనిపించింది. మనది కాని మన పెట్టుబడికి ప్రతీకగా మేరీ కనిపించి అందరినీ విష్ చేసి. శెలవు తీసుకొని వెళ్ళిపోయింది.

విందు పసందుగా ముగిసింది.

తెల్లవారి నిజాంబాద్. నల్లగొండ. ఖమ్మం జిల్లాల్లో పాటలున్నయ్.

పెంటయ్యనూ. గంటయ్యనూ. కొన్ని డి.డి.లు ఇచ్చి నల్లగొండ పంపి. కాళిదాసూ. శివయ్యా నిజాంబాద్ చేరుకున్నారు.

అక్కడ వ్యాపారం చేయాలని కాళిదాసుకు బాగా ఉంది.

వ్యాపారం పద్ధతిగా వుంటుందనే ఆలోచన అక్కడ పరిస్థితి చూసిన తరువాత అర్థం చేసుకున్నాడు.

గెజిటు చూసి. స్టడీ చేసి. 'రింగ్' అంటుండగానే శివయ్యతో టెండరు వేయించాడు కాళిదాసు.

నాల్గువందల పది రూపాయలు తేడాతో టెండరు పేలింది.

పాట శివయ్య పేరుతో కొట్టేశారు.

గత సంవత్సరం చేసినవాళ్ళు కల్లు పాట దార్లను చేజిక్కించుకుని కాళిదాసును బెదిరించే ప్రయత్నం చేశారు.

లోకల్‌లో వున్న నల్లుయ గీత కార్మికుల్ని లోబరుచుకుని, సొసైటీ అయినట్లు తతంగం చేసి. మా కల్లు సొసైటీకి పాత పాట మీద కల్లు దుకాణం కావాలని కలెక్టర్‌గారికి ఇ.యస్.గారికీ దరకాస్తు పెట్టించాడు కాళిదాసు.

ఈ పని కాగానే వెంటనే హైదరాబాదు వెళ్ళి ఆ రాత్రికి రాత్రి ఎక్సయిజు మంత్రిగార్ని కలిసి మాటాడి. ముడుపు చెల్లించి. కలక్టరు గారికీ. ఇ.యస్. గారికీ సొసైటీకే కల్లు దుకాణం ఇవ్వాలని దగ్గరుండి ఫోను కొట్టించి. ఉదయం పదింటికల్లా నిజాంబాదు చేరుకున్నాడు.

కలక్టరూ. ఇ.యస్. మాటాడుకొని. కల్లు దుకాణాన్ని వేలం పెట్టకుండా పాతపాటమీద సొసైటీకి ఇవ్వటానికి తీర్మానించుకున్నారు.

ఈ పరిణామంతో ఆల్కహాలిక్ కింగ్స్ నిజాంబాదు చేరుకున్నారు

మంతనాలు ప్రారంభమైనయ్.

బాపూజీకీ. అహమద్‌కూ నిజాంబాద్‌లో పెద్ద వాటాలున్నయ్.

వ్యాపారికంగా బంగారపు గని నిజాంబాద్.

కట్టుకున్న పెళ్ళాం కాయ దైవయితో ఉన్నదంతా ఊడ్చుకొని లేచిపోయినట్టుగా బోల్డు బాధపడిపోయి. కాళిదాసుకు కబురు చేశాడు.

శివయ్యని వెంటపెట్టుకొని కాళిదాసు కింగ్స్ వద్దకు చేరి సవినయంగా అందరికీ నమస్కరించి సుఖాసీనుడైనాడు.

బాపూజీ కాళిదాసు దగ్గరకొచ్చి ఆప్యాయంగా కౌగలించుకొని. "నా అంతటి వాడవవుతావు" అని దీవించాడు.

ఉపన్యాసంలో కాళిదాసు పనిచేసే తీరును ప్రశంసించాడు.

ఆ తరువాత బేరం మొదలయింది.

నెలకు లక్ష రూపాయల పెచ్చు మీద బేరం కుదిరింది.

అదీ బాపూజీ కనుక అంగీకరించాడు కాళిదాసు.

పన్నెండు లక్షల నగదును తీసుకొని దుకాణానికి సంబంధించిన రాత కోతలు పూర్తిచేసి అడ్డాకు చేరారు.

(సశేషం)